# పీఎం వర్చువల్ సమావేశానికి ఏర్పాట్లు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

- కలెక్టర్ ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, జనవరి 10: దేశ వ్యాప్తంగా ఉన్న మారుమూల ప్రాంతాల్లోని గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్(పీఎంజన్‌మన్‌యోజన) పథకం ప్రవేశపెట్టిందని, అందులో భాగంగా ఈనెల 15వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోడీ చెంచులతో నిర్వహించనున్న వర్చువల్ సమావేశానికి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఉదయ్ కుమార్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం ఢిల్లీ నుంచి ప్రధాని వర్చువల్ నిర్వహించే సమావేశపు ఏర్పాట్లు, జన్‌మన్ పథకం అమలుపై కలెక్టర్ తన ఛాంబర్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన మన్ననూర్ గిరిజన గురుకుల పాఠశాల ప్రాంగణంలో 1000 మంది చెంచులతో ప్రధాని వర్చువల్ సమావేశానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశానికి జిల్లాలోని ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. జిల్లాలోని 88 చెంచు పెంటల్లో నివసించే 1000 మంది చెంచులకు ఆధార్ కార్డులు ఇప్పటి వరకు లేకపోవడంతో జిల్లాలో 8 ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన నేటి వరకు 400 మందికి ఆధార్ కార్డుల నమోదు ప్రక్రియ పూర్తి చేశామన్నారు. కేంద్ర, రాష్ట్ర పథకాల ద్వారా పక్కా ఇండ్ల నిర్మాణం, రహదారుల అభివృద్ధి, మొబైల్ మెడికల్ యూనిట్ల ద్వారా ఆరోగ్య పరిరక్షణ, నిరంతర నీటి సౌకర్యం, ప్రతి ఇంటికీ విద్యుత్, అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు, మల్టీ పర్సస్ కేంద్రాలు, సోలార్ వీధి దీపాలు, మొబైల్ టవర్లు, ఒకేషనల్ విద్యా కేంద్రాలు జిల్లాలోని చెంచు గూడాల్లో ఈ పథకం ద్వారా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని పీవీటీజీ ఆవాసాల్లోని వారందరికీ పథకాలను మిషన్ మోడల్‌లో పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమశాఖాధికారి కమలాకర్‌రెడ్డి, డీఎంఅండ్‌హెచ్‌వో సుధాకర్, ఐటీడీఏ పీఎం జాఫర్‌హుస్సేన్ పాల్గొన్నారు.

**ఈవీఎం గోదాం తనిఖీ**

నాగర్‌కర్నూల్, జనవరి 10: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంను బుధవారం కలెక్టర్ ఉదయ్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా పార్టీ ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలను పరిశీలించినట్లు తెలిపారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ సీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

# జీపీ భవన నిర్మాణాలు వెంటనే చేపట్టాలి

- అదనపు కలెక్టర్ కుమార్ దీపక్



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

కొల్లాపూర్, జనవరి 10: మంజూరై నిర్మాణాలు మొదలుపెట్టని గ్రామపంచాయతీ భవనాల పనులను వెంటనే చేపట్టాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)కుమార్‌దీపక్ ఎంపీడీవో చెన్నమ్మను ఆదేశించారు.బుధవారం ఆయన కొల్లాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించి ఆన్‌లైన్‌లో యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని ఎంపీడీవో, ఎంపీవో మనోహర్‌కు సూచించారు.ఇప్పటి వరకు 50శాతం ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయినట్లు వారు వివరించారు. అనంతరం ఉపాధి హామీ పనుల విభాగాన్ని పరిశీలించి పంచాయతీరాజ్ ఏఈ శివకృష్ణతో ఉపాధి హామీ పథకం ద్వారా మండలానికి మంజూరైన గ్రామ పంచాయతీ భవనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మంజూరైన వాటిలో ఎల్లూరు పంచాయతీ భవనం ప్రారంభమైందని, నార్లాపూర్, అమరగిరి, బోడబండ తండా గ్రామాల్లో భవనాల నిర్మాణాలు కాలేదని ఎంపీడీవో వివరించారు. జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సమయం సమీపిస్తుండడంతో ఈ పనులను చేపట్టేందుకు ఆయా గ్రామాల సర్పంచులు ముందుకురాని పక్షంలో వెంటనే గ్రామపంచాయతీ తీర్మానం చేయించి పనులను మార్చిలోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు మంజూరు చేయాలి



ఎమ్మెల్యే కశిరెడ్డినారాయణరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చారకొండ, జనవరి 10 : మండలంలోని జూపల్లి నుంచి వంగూరు గేటు వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని నాయకులు రాములుయాదవ్, నార్యానాయక్, అశోక్‌లు బుధవారం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కశిరెడ్డినారాయణరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా దొంతులగుట్టతండా, నూకలచింతవాడిక తండా వరకు బీటీ రోడ్డు అసంపూర్తిగా చేసి వదిలేశారని వెంటనే పూర్తి చేయాలని కోరారు. కేఎల్ఐ కాలువలో భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు.

## యాంత్రీకరణతో తక్కువ పెట్టుబడి

బిజినేపల్లి, జనవరి 10: రైతులు యాంత్రీకరణతో పంటలు సాగు చేస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించవచ్చని ఏడీఆర్ మల్లారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అల్లీపూర్ గ్రామంలో రైతు వేణుగోపాల్ పొలంలో వేరుశనగ డిగ్గర్‌పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు వేరుశనగ పంటలో యాంత్రీకరణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూలీల కొరతతో వేరుశనగలు తీసేందుకు అధిక పెట్టుబడి అవుతుందన్నారు. కార్యక్రమంలో రామిరెడ్డి, నవత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## పరీక్షలకు సన్నద్ధం చేయాలి

బిజినేపల్లి, జనవరి 10: పదో తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం మండలంలోని మంగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ లక్ష్య కార్యక్రమంలో నిర్దేశించిన కార్యక్రమాలను పూర్తిస్థాయిలో తరగతి గదిలో అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పేరెంట్స్, టీచర్స్ సమావేశాలు నిర్వహించి విద్యార్థుల ప్రగతి గురించి చర్చించాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

### వెల్దండలో..

వెల్దండ, జనవరి 10 : ఫిబ్రవరిలో నిర్వహించే ఇంటర్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి వెంకటరమణ అన్నారు. బుధవారం ప్రభుత్వ కళాశాలలను ఆయన తనిఖీ చేసి , విద్యార్థులకు మార్గదర్శకం చేశారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ సంజీవ్‌రెడ్డి, విజయలక్ష్మి, శివప్రసాద్ తదితరులు ఉన్నారు.


**మహారాజశ్రీ గౌరవనీయ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, అచ్చంపేట**

**O.S.No. 256 of 2023**

**Between**

శ్రీమతి పూజారి గిరిజ భర్త కీ॥శే॥ బళ్ళారి రంగయ్య, వయస్సు 39 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం ఇంటి నెం. 7-65, దేవాలయం వీధి, లింగాల గ్రామం & మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా. ... వాది

**To** మరియు

**The Tahsildar. Lingal, and All Concerned** ... ప్రతివాదులు

మా క్లయింట్స్ అయినటువంటి శ్రీమతి పూజారి గిరిజ తన భర్తయగు కీ॥శే॥ బళ్ళారి రంగయ్య తండ్రి బాలయ్య గారి వారసుల ధృవీకరణ పత్రము కొరకు శ్రీ To All Concerned పైన తెలిపిన కోర్టులో Suit for Declaration of Legal Heirs, O.S.No.256/2023 కేసు వేసినారు. ఇట్టి కేసునందు D1, All Concerned కోర్టు వారు పేపర్ ద్వారా నోటీస్ జారీ చేయుటకు ఆర్డర్ ఇచ్చినారు. కావున ఈ నోటీస్ పేపర్ ప్రకటన ద్వారా మీకు అనగా D1 All Concerned గార్లకు తెలుపుట ఏమనగా, పైన తెలిపిన కేసు కోర్టులో హాజరు నిమిత్తం తేది: 18-01-2024 రోజున నిర్ణయించడం జరిగినది. కావున పైన తెలిపిన తేదీలో ఈ కేసుకు సంబంధం వున్నవారు గానీ, మీ తరపున న్యాయవాది గాని కోర్టు ముందు ఉదయం 10-30 గంటలకు హాజరు కాగలరు. లేని యెడల కేసు కోర్టువారు ఏకపక్షముగా నిర్ణయించెదరు.

//కోర్టు వారి ఉత్తర్వు మేరకు//

**P. VENKAT SETTY** Advocate
Achampet. Cell No.: 9440231224


## 40 గొర్రెల అపహరణ

అచ్చంపేటరూరల్, జనవరి 10: మండలంలోని బ్రహ్మణపల్లిలో 40 గొర్రెలు అపహరణకు గురైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామస్తుల కథనం మేర కు గ్రామానికి చెందిన బొల్లు నర్సయ్య త న గొర్రెలను సోమవారం రాత్రి గ్రామ శివారులోని దొడ్డిలో ఉంచి మరో వ్యక్తితో కలిసి కాపాలగా నిద్రించారు. అర్ధరాత్రి దా టాకా గుర్తు తెలియని వ్యక్తులు మత్తు మం దు చల్లి దొడ్డిలో ఉన్న 40 గొర్రెలను అపహరించుకపోయారని బాధితులు తెలిపా రు. ఘటనపై బుధవారం సిద్దాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు నర్సయ్య తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్ గౌడ్ తెలిపారు.

# దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ పరిశీలన

పెద్దకొత్తపల్లి, జనవరి 10: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ కార్యక్రమాన్ని డీఆర్‌డీవో నర్సింగరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దకొత్తపల్లి మండలంలో 23,716 దరఖాస్తులు వచ్చాయని, గ్రామ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లతో దరఖాస్తులను వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 2 లక్షలకుపైగా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశారన్నారు.

**వేగవంతంగా దరఖాస్తుల నమోదు**

కల్వకుర్తి రూరల్, జనవరి 10 : పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అభయహస్తం ప్రజాపాలన దరఖాస్తులను వేగవంతంగా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీల నుంచి 15,982 దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించి వాటిని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగులు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తునట్లు ఎంపీడీవో ఆంజనేయులు పేర్కొన్నారు. అభయహస్తం అర్హులైన వారిని ప్రభుత్వం ఎంపిక చేస్తుందని వివరించారు.

**నమోదు పారదర్శకంగా ఉండాలి: డీపీవో**

నాగర్‌కర్నూల్, జనవరి 10: ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు పారదర్శకంగా చేయాలని జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, డీఆర్‌డీవో నర్సింగరావు సిబ్బందిని ఆదేశించారు. కలెక్టరేట్ ఎన్ఐసీ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన దరఖాస్తుల డాటా ఎంట్రీని బుధవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రూ.2,72,874 ప్రజాపాలన దరఖాస్తులు వచ్చాయని, ఇప్పటివరకు 51.20 శాతం దరఖాస్తుల డాటా నమోదు ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు ప్రక్రియను ఈనెల 17వ తేదీ వరకు పూర్తి చేయాలన్నారు. రేషన్‌కార్డు ఇతరాత్ర సమస్యలకు సంబంధించి వచ్చిన 6, 83 ,841 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని తెలిపారు.



ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో నర్సింగరావు

# గ్రామాలను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తా

అచ్చంపేట టౌన్/ఉప్పునుంతల/, జనవరి 10: అచ్చంపేట డివిజన్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై బుధవారం ఎమ్మెల్యే వంశీకృష్ణకు వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు కొంగర శ్రీనివాసులు, పెంట్యా నాయక్, జిల్లా నాయకులు జగదీశ్వర్, అరవింద్‌రావు, రమేశ్, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కాగా ఉప్పునుంతల మండలం తాడూర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన మాజీ సర్పంచ్ జంగారెడ్డి కుటుంబాన్ని, అలాగే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గ్రామానికి చెందిన పంగ మోగులాలు కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు.

**అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా**

వంగూరు, జనవరి 10 : మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. ఉల్లంపల్లి, వెలుమలపల్లి, కొండారెడ్డిపల్లిలో అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. జెడ్పీ నిధులతో ఉల్లంపల్లి, వెలుమలపల్లిలో హైమాస్ట్ లైట్లను, కొండారెడ్డిపల్లిలో రూ.10 లక్షలతో నిర్మించనున్న గ్రంథాలయ భవనానికి ఆయన భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు బక్కయ్య, అల్వాల్‌రెడ్డి, జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి, ఎంపీటీసీ రమేశ్‌గౌడ్, తాసీల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో విజయభాస్కర్ పాల్గొన్నారు.

**పార్కుకు స్థలం ఎంపిక చేయాలి**

అచ్చంపేట, జనవరి 10: పట్టణవాసులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు గానూ పట్టణంలో పార్క్ ఏర్పాటు కోసం స్థలం ఎంపిక చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన అధికారులతో కలసి పట్టణంలోని వెంకటేశ్వరకాలనీ, శ్రీనగర్ కాలనీలో పార్క్‌ల ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు. అనంతరం డాక్టర్ బీఆర్ ప్రజాభవన్‌లో బల్మూర్, పదర, అచ్చంపేట, అమ్రాబాద్ మండలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో గోపిరాం, తాసీల్దార్ పాండు, కమిషనర్ శ్రీహరిరాజు నాయకులు రాజేందర్, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



ఉద్యోగ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న తపస్ సభ్యులు

# గడపగడపకూ శ్రీరాముడి అక్షింతల పంపిణీ



అచ్చంపేట: ఇంటింటికీ అక్షింతలు పంచుతున్న మహిళలు

పెద్దకొత్తపల్లి, జనవరి 10: మండలంలోని మారెడుమాన్‌దిన్నె గ్రామంలో శ్రీరామ ట్రస్టు క్షేత్రం ఆధ్వర్యంలో బుధవారం సర్పంచ్ సునీత గడపగడపకు అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంట్లో పూజలు నిర్వహించి పండగ లాగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటస్వామి, మాజీ సర్పంచ్ బాలునాయక్, నాయకులు శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**అచ్చంపేటలో..**

అచ్చంపేట, జనవరి 10: పట్టణంలోని మధురానగర్ కాలనీలో మహిళలు ఇంటింటికీ వెళ్లి ఆయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ చేశారు. ఈనెల 22న ఆయోధ్యలో విగ్రహ ప్రాణఃప్రతిష్ఠ సందర్భంగా అక్షింతలు తలపై వేసుకోవాలని మిగిలినవి దేవుడి సన్నిధిలో ఉంచాలని తెలిపారు.

## ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

లింగాల, జనవరి 10 : మండలంలోని మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులు ఆధార్ నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఎస్సీ జిల్లా మేనేజర్ విష్ణు తెలిపారు. బుధవారం లింగాల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చెంచులకు పీఎం జనమాన్ కింద ఉచితంగా కిసాన్ క్రెడిట్ కార్డులు, ఆధార్ కార్డులు,జనమాన్ బ్యాంక్ అకౌంట్, ఆయుష్మాన్ భారత్ కార్డులను కేంద్ర ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని చెంచు గిరిజనలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సలేశ్వరం,విష్ణు చారి, ఆంజనేయులు,మహేశ్ ,గోవిందు తదితరులు పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★ I, **MEHER SULTANA** R/o H.No 1-5-11/B, New Town, Mahabubnagar Town and Dist. T.S. hereby state that I have changed My husband name from **SHAIK HAJI SHAIK SAYEED BAVAZIR** (old name) to **SHAIK HAJI** (new name)

NT-MBNR

**WANTED**

★ప్రముఖ MK హాస్పిటల్, న్యూటౌన్, మహబూబ్‌నగర్ నందు రిసెప్షన్ నిస్ట్, ఫార్మసిస్ట్, హౌస్ కీపింగ్, నర్సింగ్ స్టాఫ్, మరియు సూపర్‌వైజర్ కావలెను. **Cell: 8328035779, 9311080108**

NT-MBNR

**EMI PLOTS**

★**EMI Plots in Jadcherla MUDA Approved** Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.

NT-314492

**PLOT FOR SALE**

★**మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే** ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఅవుట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095

NT- 320376

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt Rs. 200/- Only (B/W) Additional Line 50/- Only

For Advertisement Enquiry Please Contact...

9182777641
9182777654
9182777794


## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

పెద్దకొత్తపల్లి, జనవరి 10: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి రవికుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖాన రికార్డులు, వ్యాధి నిరోధక టీకాల నిల్వలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ దవాఖానలో కాన్పులు, పుట్టిన పిల్లలకు వ్యాధి నిరోధక టీకాల పంపిణీపై వైద్యులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సిబ్బంది సాగర్, బాలాజీ సింగ్, లక్ష్మి పాల్గొన్నారు.

## ఇంటింటికీ వెళ్లి ఈకేవైసీ నమోదు

తాడూరు, జనవరి 10 : మండల కేంద్రంలోని చెన్నకేశవ ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ ఆధ్వర్యంలో వినియోగదారుల ఇంటికి వెళ్లి ఈకేవైసీ నమోదు చేయనున్నట్లు డిస్ట్రిబ్యూటర్ తిరుపతయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలం మొత్తంలో 3,600 మంది వినియోగదారులకు గాను ఇప్పటివరకు 2,600ల మంది ఈకేవైసీ ఆన్‌లైన్ చేసినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఆన్‌లైన్ చేస్తున్నామని ఎవరూ తొందర పడాల్సిన అవసరం లేదన్నారు. ఉజ్వల కనెక్షన్ల వారు మార్చిలోగా ఈ కేవైసీ చేయించుకోవాలని, మిగతా వాటికి ఎప్పుడైనా చేసుకోవచ్చని తెలిపారు.

## చేతి పనుల్లో నైపుణ్యం కలిగి ఉండాలి

తెలకపల్లి, జనవరి 10 : మహిళలు చేతి పనుల్లో నైపుణ్యం కలిగి ఉండాలని ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో బుధవారం నిర్వహించిన మహిళా సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్ వంటి చేతి పనుల ద్వారా ఉపాధి పొందాలని సూచించారు. ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్‌లో తగిన నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. తెలకపల్లిలో 30 రోజుల పాటు శిక్షణ ఇవ్వబడుతుందనానరు.

## పాడుబడ్డ థియేటర్‌లో అగ్ని ప్రమాదం

- మూడు గండలు శ్రమించి మంటలను అదుపు చేసిన ఫైర్ సిబ్బంది



మంటలను అదుపు చేస్తున్న ఫైర్ సిబ్బంది

నాగర్‌కర్నూల్, జనవరి 10: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో పాడుబడ్డ థియేటర్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకున్నది. స్థానికుల కథనం మేరకు పట్టణంలోని నాగనూలు చౌరస్తాలోని రవీంద్ర థియేటర్‌లో బుధవారం సాయంత్రం మంటలు చెలరేగడాన్ని గుర్తించిన స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారమిచ్చారు. దీంతో ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినా తగ్గకపోవడంతో కల్వకుర్తి నుంచి మరో ఫైర్ ఇంజన్‌ను రప్పించి మూడు గంటలపాటు శ్రమించి మంటలను అదుపు చేశారు. థియేటర్ దాదాపు 20 ఏండ్లుగా వినియోగంలో లేకపోవడంతో లోపల ఏపుగా పెరిగిన చెట్లు, ముళ్లపొదలు పెరగడంతో పాటు చెత్తా చెదారం ఉండడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగినట్లు తెలిపారు. ఈ ఘటనలో ఫర్నీచర్, ప్రొజెక్టర్ రూమ్‌లోని వస్తువులు, మిషనరీ దగ్ధమయ్యాయని తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## తాగునీటి క్లోరినేషన్

కొల్లాపూర్, జనవరి 10: మండలంలోని సింగవట్నంలోఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్న లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు బుధవారం తాగునీటి బావుల్లో పెంట్లవెల్లి డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది క్లోరినేషన్ చేశారు. కార్యక్రమంలో రామ్మోహన్, తేజశ్రీ పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

కల్వకుర్తి రూరల్, జనవరి 10 : మండలంలోని ఎంగంపల్లి-జిళ్ళెల్ల గ్రామ సరిహద్దులో పోచమ్మ ఆలయం వద్ద భక్తులు ఘనంగా బోనాలను నిర్వహించారు. రెండుగ్రామాల సరిహద్దులో పోచమ్మ ఆలయంలో పునఃప్రతిష్ఠ ఉత్సవాల్లో భాగంగా భక్తులు తమ ఇండ్ల నుండి మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనం సమర్పించారు.

## నేడు జెడ్పీస్థాయీ సంఘం సమావేశం

నాగర్‌కర్నూల్, జనవరి 10: జెడ్పీస్థాయీ సంఘం సమావేశాలు ఈనెల 11వ తేదీన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు సీఈవో ఉష బుధవారం ప్రకటనలో తెలిపారు. 1 నుంచి 7వ స్థాయీ సంఘం సమావేశాల్లో గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, విద్యా, వైద్య సేవలు, స్త్రీ శిశు సంక్షేమం, సాంఘిక సంక్షేమం, నిర్మాణ పనులు, ప్రణాళిక, ఆర్థిక వ్యయాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.. సమావేశానికి శాశ్వత సభ్యులు, ప్రజాప్రతినిధులు విధిగా హాజరు కావాలని కోరారు.

## రేపు ఉద్యోగ మేళా

నాగర్‌కర్నూల్, జనవరి 10: జిల్లాలోని నిరుద్యోగ యువతీయువకులకు జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం ఆధ్వర్యంలో న్యూస్మార్ట్ ఫాస్ట్ సొల్యూషన్, మహబూబ్‌నగర్, భారత్ ఫైనాన్సియల్ ఇంక్లూజన్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో 150 ఉద్యోగ ఖాళీల భర్తీకి ఈ నెల 12వ తేదీన ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా జూనియర్ ఉపాధి కల్పనాధికారి రాఘువేందర్‌సింగ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఐటీఐ కళాశాలలో 12వ తేదీన ఉదయం 10.30గంటలకు నిర్వహించనున్న మేళాకు ఆసక్తిగల నిరుద్యోగ అభ్యర్థులు ద రఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఎంపికైన వారికి రూ.15 వేల వేతనంతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మండల కేంద్రాల్లో ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

## మైనార్టీ గురుకుల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నాగర్‌కర్నూల్, జనవరి 10: తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖాధికారి బి.రాజేశ్వరి బుధవారం ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో 5వ, 8వ, 6వ, 7వ, 8వ తరగతుల్లో ప్రవేశానికి ఈనెల 18 నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు www.tmreistelangana.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## పుస్తకాల పంపిణీ

వెల్దండ, జనవరి 10 : మండలంలోని కొట్ర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. బుధవారం ఐకృత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు స్కాన్ అండ్ లర్న్ స్టడీ సామగ్రిని ఎంపీటీసీ రాములు, రమేశ్‌నాయక్‌లు అందజేశారు. కార్యక్రమంలో సద్దాం, అల్లాజి, అల్లాజీగౌడ్, హెచ్‌ఎం ఉన్నారు.

## మత్స్యకారుల అభ్యున్నతికి కృషి చేయాలి

వెల్దండ, జనవరి 10 : మత్స్యకారుల అభ్యున్నతికి ప్రభుత్వం చేయుతనందించాలని సింగిల్‌విండో డైరెక్టర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శేఖర్ ముదిరాజ్ అన్నారు. బుధవారం మండల కేంద్రానికి చెందిన జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ వెంకటయ్యను సంఘం ఆధ్వర్యంలో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సిహ, మండల అధ్యక్షుడు మల్లేశ్, లింగం, ఎర్రశ్రీను ఉన్నారు.

## లోన్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

నాగర్‌కర్నూల్, జనవరి 10: ముద్ర యోజన లోన్ మేళాను నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బీఐ జనరల్ మేనేజర్ గురుప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో నిర్వహించిన ప్రధానమంత్రి ముద్ర యోజన లోన్ మేళాను జనరల్ మేనేజర్ ప్రసాద్ ప్రారంభించారు.

## పెండింగ్ చలాన్ల గడువు పెంపు

అచ్చంపేటరూరల్, జనవరి 10: వాహనాలపై పెండింగ్ చలాన్ల రాయితీ గడువు ఈనెల 31 తేదీ వరకు ప్రభుత్వ పొడిగించిందని సిద్దాపూర్ పోలీస్‌స్టేషన్ ఎస్సై శేఖర్ గౌడ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని మండల వాహనదారులు సద్వి నియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.